


మమ్మీ నేను కాలేజీకి వెళ్ళను"

"దేనికి.........?" అడిగిందామె అయోమయంగా.

"కాలేజీ మానేస్తాను" నిర్భయంగా చెప్పాడు కిరణ్.

ఆమె ఆశ్చర్యపోయింది. ఏం మాట్లాడాలో అర్థం కాలేదు. "అదేంట్రా! నువ్వు కాలేజీలో చేరి మూడునెల్లేగా అయింది. ఇంతలోనే మానేస్తానంటున్నావు" అంది.

"నేను చదవలేను."

"ఏమిటీ.........! చదవలేవా!!"

"అవును......."

"టెన్త్ ఫస్ట్ క్లాసులో పాసయినవాడివి. నువ్వే అలా అంటే ఎలారా...... మిగిలినవాళ్లందరూ బుద్ధిగా వెళ్ళటంలేదూ....."

"వాళ్లందరి గురించి నాకెందుకమ్మా. నేను మాత్రం చదవలేను."

"నువ్వేదో పెద్ద ఇంజనీర్ అవుతావని మీ నాన్నగారు అందరి దగ్గర గొప్పలు చెప్తుంటే నువ్వేమో కాలేజీ మానేస్తానంటావా! అసలు దేనికోచెప్పవేం........? " కోపంగా అన్నదామె.

"నీకు తెలియదులే ఆ లెక్కలు, సైన్సు మొదటి నుంచి నాకు గిట్టవు. హిస్టరీ, కామర్సు ఇంట్రెస్టని చెబితే మీరు వినలేదు. క్లాసులో చెప్పేవి ఏమాత్రం తలకెక్కడంలేదు. అయినా మీకు తెలీదుగాని ఆర్ట్సు చదివికూడ మంచి ఉద్యోగం సంపాదించుకోవచ్చమ్మా" చెప్పాడు కిరణ్.

ఆమె పకాలున నవ్వింది. కొడుకు మాటల్ని సీరియస్‌గా తీసు కోలేదు."గ్రూవు మార్చుకోటానికన్నమాట ఈ డొంక తిరుగుడుమాటలు. అలాందిదేంకుదర్దు. నిన్ను ఇంజనీర్‌ని చేయాలని నువ్వు పుట్టకముందు నుంచే కలలు కంటున్నారు మీనాన్న. నా దగ్గర అంటే అన్నావు గాని ఆయనతో మాత్రం అనకు. బాధపడతారు." అంది.

తన బాధ వినిపించుకోకుండా తండ్రి బాధపడతాడని చెప్పటంతో మొహాన్ని మరింత సీరియస్ చేసుకున్నాడు. " అమ్మా! నామాట వినరా......?" అన్నాడు గట్టిగా.

"పెద్దవాళ్లం భవిష్యత్తు గురించి నీకంటే మాకే బాగా తెలుసు . వెధవాలో చనల్ని కట్టిపెట్టి బుద్ధిగా చదువుకో." తేలికగా తీసిపారేసిందామె.

అతడు మళ్ళీ ఏదో చెప్పబోతున్నంతలో రాఘువరావు ఇంట్లో అడుగుపె ట్టాడు. దాంతో ఇద్దరూ సైలెంట్ అయ్యారు.

"జానకీ ఏంటి గొడవ?" రాఘువరావు కల్పించుకున్నాడు.

"ఆ ........ఏమీ లేదండి " నసిగిందామె.

"దేనిగురించో ఘర్షణ పడుతున్నారు......?" అడిగాడు.

"కిరణ్ కాలేజీ మానేస్తాడట. సైన్సు అర్థం కావట్లేదట. ఆర్ట్సు గ్రూవు తీసుకుంటానంటున్నాడు. " వెటకారంగా అంది.

రాఘువరావు ఫక్కున నవ్వాడు." కుంటిసాకులు చెప్పొద్దు నీకుడౌటున్న సబ్జెక్టుకి ఏ ట్యూషనో చెప్పించుకో" మామూలుగా అన్నాడు రాఘువరావు.

టైమ్ వచ్చినప్పుడే ఖచ్చితంగా చెప్పాలి లేకపోతే ఆ తర్వాత ఎన్ని కష్టాలెదు ర్కోవాల్సిస్తుందోనన్న విషయం కిరణ్‌కి తెలుసు.

"సైన్సు గ్రూవు నాకిష్టంలేదు. ఆర్ట్సు అయితే చదువుతాను. లేకపోతే కాలేజీ మానేస్తాను." నిష్కర్షగా చెప్పాడు.

రాఘువరావు కళ్ళు ఎర్రబడ్డాయి."నువ్వు కాలేజీకి వెళ్ళగానే హీరో వైపోయా ననుకుంటున్నావా? నాకే ఎదురు చెబుతున్నావు. నోర్మూసుకొని నక్రమంగా కాలేజీకెళ్ళు." "నాకీ చదువొద్దు. నేను చదువలేను." కిరణ్ మొండిగా చెప్పాడు.

రాఘువరావు పళ్ళు పట పట లాడాయి. మరోసారి హెచ్చరించాడు. కిరణ్ తన మొండి వైఖరి మార్చుకోలేదు.ఇక లాభం లేదనుకొన్న రాఘువరావు గోడనున్న బెల్ట్‌తీసి కన్నుముక్కు చూడకుండా కొట్టాడు. ఆ దెబ్బలకు తట్టుకోలేక భయంతో వణికిపోయాడు కిరణ్.

జానకి అడ్డుపడి కొడుకుని తీసుకొని ప్రక్కగదిలోనికి వెళ్ళిపోయింది. కొడుకుకి ఎన్నో విధాలుగా నచ్చజెప్పింది.

ఆరోజు భోజనము చేయకుండానే బెడ్ మీదకి చేరిపోయాడు కిరణ్. తన అయిష్టతకి, తండ్రి బలవంతానికి మధ్య అతని శరీరము, మనసు నలిగిపోయాయి. ఎవరెన్ని చెప్పినా వీళ్ళు వినే రకంకాదని అర్థమైంది.

మరుసటి రోజు మామూలుగా కాలేజీకి బయల్దు దేరాడు. స్వగ్రామానికి

# భీతి

## బొంగు వేణుగోపాల్

తనుచదివే కాలేజీకి మధ్య దూరం సుమారు ఏభై కిలోమీటర్లు. రోజూ వెళ్ళిరావడం కష్టం కనుక అక్కడే రూమ్ తీసుకొని ఫ్రెండ్స్‌తో కలిసి వుంటున్నాడు.

కిరణ్ రూమ్‌లో అడుగుపెట్టగానే బేగ్ లాక్కున్నారు అతని ఫ్రెండ్స్. బేగ్‌లో ఏముందోనని వెతికారు. ఏవో రెండు పుస్తకాలు, బట్టలు తప్ప ఇంకేం లేవు.

"తినటానికేం తీసుకురాలేదా? అరిసెలో, పూతరేకులో తీసుకొస్తావని నోరు తెరుచుక్కూర్చుంటే నువ్వేంట్రా ఇల్లొదలి పారిపోయిన కేసులా..... నీ బేగ్.....నువ్వూనూ....." అన్నాడొక మిత్రుడు.

"నిజమేరా ఇల్లొదిలి వచ్చాను" కిరణ్ విచారంగా అన్నాడు.

"ఏలిపి......జోకులెయ్యద్దు. మేమూ ఇల్లొదలి వచ్చాం. ఇక్కడకి మోసుకు రాలేంకదా! " జోక్ చేశాడు మరో మిత్రుడు.

కిరణ్ మాట్లాడలేదు.

"ఏంటి మొహం అదోలాపెట్టావ్! ఏ అమ్మాయైనా బస్సులో తిట్టిందా? " అడిగాడు బేగ్‌లాక్కున్న స్నేహితుడు.

"అబ్బ.....ఊర్కోండ్రా......మీ జోకులు తర్వాత........" విసుక్కున్నాడు కిరణ్.

"ఆ ! అర్థమైంది మీ నాన్న తిట్టాడా? 'తిండి దండగని నాన్న అంటే టేకిటీజీపాలసీ' అని వినలేదా?' అన్నాడా మిత్రుడు.

అందరూ ఘొల్లున నవ్వేశారు.

తన ఆవేదనని, బాధని అటు తల్లిదండ్రులు, ఇటు ఫ్రెండ్స్ ఎవరూ అర్థంచేసుకో లేదని మరింతగా బాధపడ్డాడు కిరణ్.

"టైమ్ అయింది. కాలేజీకి వెళదాంపదండి" అంటూ లేచారు."సైన్సు రికార్డు తెమ్మన్నారీ రోజు" గుర్తు చేశాడొకడు. ఆమాట వినగానే కిరణ్ గుండె జల్లుమంది.

కాలేజీకి వెళ్ళటం ఆరోజుకి వాయిదా వేయాలని నిర్ణయానికొచ్చాడు. ఆ తర్వాత ప్రతిరోజు కాలేజీ మానెయ్యటం అతడికి మామూలే అయిపోయింది.

స్నేహితుల్తో కలిసి సినిమాలకు, షికార్లకు తిరగడం ప్రారంభించాడు. అది తనకు కాస్త రిలీఫ్ అనిపించేది. కాలేజీ గుర్తొచ్చినప్పుడు అటెండెన్స్ కోసం మొదటి రెండు పీరియడ్‌లు కూ ర్చొని వచ్చేవాడు. ఏదో తప్పచేస్తున్నాననే భావన మనసులో తొలుస్తున్నప్పటికి తనని తాను మార్చుకొనే స్థితి అతనికి లేకపోయింది.

ఫైనల్ ఎగ్జామ్స్‌డేట్ డిక్లేర్ అయిందని నోటిసు బోర్డులో చూడగానే గుండె గుభేలుమంది. నెత్తిమీద పిడుగు పడ్డట్టుఫీలయ్యాడు. ఏం చేయాలో తోచలేదు. మెదడు మొద్దుబారిపోయింది.

చాలా కాలం తర్వాత బుక్స్ పట్టుకున్నాడు ఆరోజు రాత్రికి. అట్ట నలగడంకాని చిరగడం కానిలేదు. అచ్చుబుక్ షాప్‌లో వుంచిన పుస్తకాల్లా కొత్తగా వున్నాయి.

అన్ని సబ్జెక్టులు తనకి కొత్తే. ఏది ముందు చదవాలో ఏది తరువాత చదవాలో అర్ధంకాలేదు. ఒక్కొక్కటి ఒక అగాధం పెట్టుకోవడంతోనే తలనొప్పి మొదలవుతుంది.

రోజులు గడుస్తున్నకొద్ది గుండెల్లో బరువు పెరుగుతుంది. ఆందోళన ఎక్కువవుతుంది. గుండెల్లో టైమ్‌బాంబు పెట్టిన ఫీలింగు. రోజులు నిమిషాల్లా గడచిపోతున్నాయి. ఆలోచనలతోనే మెదడులో నరాలు చిట్లిపోతున్నాయి.

భవిష్యత్తు కళ్ళముందు కదలాడింది.

టెన్త్ క్లాసు స్కూలు ఫస్ట్ వచ్చాడు. ఇటు విద్యార్ధుల్లోనూ అటు ఊర్లోనూ అందరి మన్ననలు పొందాడు. అలాంటిది తానీరోజు దారుణంగా ఫెయిల్ అవబోతున్నానన్న నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నాడు.

ముక్కోటి దేవతలకి మొక్కుకున్నాడు ఎగ్జామ్స్ పోస్టుపోన్ జరిగేటట్టు చూడమని, దేవుళ్ళందరని మనసులోనే పేరుపేరున కొలుచుకున్నాడు ఏదైనా అద్భుతం జరిగేలాచూడమని, రేడియోలు, టి.వి.లు చూసేవాడు. పేపరు లీకైతే ఎంతబాగుండుననిపించేది. ఏదో అద్భుతం జరుగుతుందనేఆశ, జరగదేమోనని నిరాశ మధ్య నలిగిపోయాడు.

రాతి దేవుళ్ళకి అతని ఘోష వినపడలేదు. ఏ అద్భుతమూ జరగలేదు. ఎగ్జామ్స్ యథావిధిగా జరుగుతున్నాయి.

రేపటినుండే ప్రారంభం.....ఎగ్జామ్స్ వ్రాసి ఫెయిలైపోయాడు అనేకంటే ముందే ఏదోచేయాలి...... ఏంచేయాలి.....

హత్య.... కాదు.... ఆత్మహత్య....

ఆఖరుసారిగా అమ్మా నాన్నకి ఉత్తరం వ్రాయాలనిపించి ఆరోజురాత్రి ఒంటరిగా కూర్చొని తన కన్నీటిని అక్షరాలుగా మార్చి ఉత్తరాన్ని పోస్టుచేశాడు.

***

పోస్టుమాన్ తన చేతికిచ్చిన ఉత్తరాన్ని ఆత్రంగా తెరిచాడు రాఘవరావు. ముత్యాల్లా కన్పిస్తున్న అక్షరాల్ని చదువనారంభించాడు.

ప్రియమైన నాన్నగారికి నమస్కారం

మీ జీవితాశయ నెరవేర్చలేకపోతున్నందుకు నన్ను క్షమించండి. ఆశయం అనేది ప్రతి వ్యక్తి తన శక్తి మేరకు తనకు తానే నిర్ణయించుకోవాలి. కాని ఇతరులు చెప్పిందాన్ని అనుసరించడం మాత్రం కాదు.

పిల్లల్ని గొప్పవాళ్ళని చేయాలని తల్లిదండ్రులు ఆశించడం తప్పకాదు. కాని ఆ గొనప్పతనానికి ఇంజనీర్, డాక్టర్ అని పేరు పెట్టి గిరిగీసుకోవడంమే తప్ప

పిల్లలమీద తల్లిదండ్రులకు హక్కుంది. కాని అది వారి మనసుల్ని, అభిరుచుల్ని చంపుకోమని శాసించడంకాదు. నాకు చిన్నతనంనుండి హిష్టరీ అంటే చాల ఇష్టం. హిష్టరీలో ప్రొఫెసర్ కావాలని ఉవ్విళ్ళూరాను. నా ఆశల్ని మీ ఉక్కుపాదంతో నలిపివేశారు. నాకు మాట్లాడే అవకాశాన్ని కూడా ఇవ్వలేదు.

మీ ఆశయాలు నూరిపోసి అమ్మ మనసు కూడ మార్చివేశారు. అమ్మకూడ నామాట వినలేదు. నాబాధ ఎవ్వరికీ చెప్పకోలేకపోయాను. తల్లి దండ్రులుండీ అనాధగా బ్రతికాను.

టెన్త్ స్కూలు ఫస్ట్ వచ్చిన నేను ఈనాడు ఫెయిలై అందరి దగ్గర ఛీ అనిపించుకోలేను. చదువులేనంత మాత్రాన చనిపోవాలని రూలు లేదు. వేరే ఏదైనా పనిచేసుకొని బ్రతకొచ్చు. కాని మీలాంటి వాళ్ళు ఆశయాలతో హద్దులు కల్పించి, శాసించి నరకం చూపిస్తున్నారు.

మీ మార్పుకోసం నాప్రాణాన్ని అర్పిస్తున్నాను. ఇప్పటికైనా మారితేధన్యున్ని. ఇదే ఆఖరి నమస్కారం.

సెలవ్....

◆




# ఉషా సంతాన సాఫల్య కేంద్రం


## USHA INFERTILITY CENTRE

(అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్ - లాపరోస్కోపిక్ సర్జికల్ సెంటర్)

డా॥ లింగమనేని ఉషారాణి M.D., D.G.O.,

విజయాటాకీసు వద్ద, కోకా వారి వీధి, దుర్గా అగ్రహారం, విజయవాడ-520 002.

ఫోన్ : 434025, 433244



కృష్ణాజిల్లాలోనే మొదటిసారిగాఅన్ని అత్యాధునిక పరికరాలతో స్థాపించబడిన ఏకైక సంతాన సాఫల్య కేంద్రములో సంతానము లేని దంపతులకు లభించు వైద్య సౌకర్యములు :



**TRANSVAGINAL SONOGRAPHY**
(అల్ట్రా సౌండ్ స్కానింగ్)

**SPERM WASH**
(తక్కువగా ఉన్న వీర్య కణములను సమృద్ధి పరచు ప్రక్రియ)

**INTRAUTERINE INSEMINATION**
(కృత్రిమ గర్భధారణ ప్రక్రియ)

(లాపరోస్కోపి, హిస్టిరోస్కోపి ఆపరేషన్లు

**TUBAL MICROSURGERY & TUBAL RECANALISATION**
(ట్యూబెక్టమీ చేయించుకున్నవారు తిరిగి సంతానం పొందే చికిత్స పునరావృత గర్భస్రావాలకు ఆధునిక చికిత్స

సంప్రదించువేళలు : ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 1 గం॥, సా॥ 6గం॥ల నుండి 8గం॥ వరకు